క్లుప్తంగా

వ్యాయామంతో ఆరోగ్యం మరింత మెరుగు

హుజూర్‌నగర్ : శారీరక వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని సీఐ రామలింగారెడ్డి అన్నారు. సంక్రాంతి సందర్భంగా బ్యాడ్మింటన్ క్లబ్ హుజూర్‌నగర్ వారి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యాదగిరిగౌడ్



యాదగిరిగౌడ్‌కు నియామకపత్రం అందజేస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

గరిడేపల్లి: కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన కుక్కడపు యాదగిరిగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఎల్ఎన్ ప్రసాద్‌గౌడ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం యాదగిరి గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు శంభయ్య, తుమ్మల కోటయ్య, గుడిపూరి వెంకన్న, గుండు వీరస్వామి, గుండు సైదులు, తుమ్మల వెంకన్న పాల్గొన్నారు.

పోటు రాఘవయ్యకు నివాళి



పోటు రాఘవయ్య స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

గరిడేపల్లి: గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో పోటు రాఘవయ్య వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా కళాకారుడు బాదె నర్సయ్య మాట్లాడుతూ రాఘవయ్య త్యాగాలు వెలగట్టలేనివని అన్నారు. కార్యక్రమంలో కళావతి, ప్రసాద్, బుచ్చిబాబు, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

శబరికి తరలిన మాలధారులు

తిరుమలగిరి : మండల కేంద్రానికి చెందిన పలువురు అయ్యప్పస్వామి మాలధారులు 41 రోజులు మాలధారణ చేసి ఆదివారం శబరికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విఘ్నేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరికి వెళ్లిన వారిలో గురు స్వాములు శేఖర్, శ్రీధర్, గంగాధర్, మోహన్‌బాబు, చిరంజీవి, మహేష్, తదితరులు ఉన్నారు.

ఏకాంబరేశ్వర స్వామి ఊరేగింపు



వర్ధమానుకోటలో ఏకాంబరేశ్వర స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

నాగారం : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో భక్తులు ఆదివారం రాత్రి శ్రీ ఏకాంబరేశ్వర స్వామిని అశ్వ వాహనంపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం భక్తులు స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, సర్పంచ్ బోయిని శోభలింగమల్లు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీలో చేరిక



డీఎస్పీలో చేరుతున్న కార్యకర్తలు

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ సమక్షంలో హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో డీఎస్పీలో చేరారు. పార్టీలో చేరిన బెల్లి వీరయ్యయాదవ్, పాక స్వప్న, గైగుళ్ల నిరంజన్, రావుల వినయ్‌లకు విశారదన్ మహారాజ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రసాల వినోద్ యాదవ్, సూర్యాపేట జిల్లా కన్వీనర్ సీహెచ్ కిరణ్‌కుమార్, నాగారం మండల అధ్యక్షుడు చిప్పలపల్లి నాగార్జున, విజయరామరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగి వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఇళ్ల ముంగిట రంగురంగుల ముగ్గులు వేశారు. వేకువజామున భోగి మంటలు వేశారు. సాయంత్రం వేళ చిన్నారులకు భోగి పళ్లు పోశారు.



హుజూర్‌నగర్‌లో భోగి మంటలు వేసుకుంటున్న ప్రజలు



హుజూర్‌నగర్‌రూరల్ : మిట్టగూడెంలో భోగి వేడుకలో పాల్గొన్న గ్రామస్తులు



నేరేడుచర్ల: భోగి మంటలు వేస్తున్న యువకులు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలో భోగి వేడుకలో పాల్గొన్న మహిళలు



పాలకవీడులో చిన్నారులకు భోగిపండ్లు పోస్తున్న పెద్దలు



పాలకవీడులో భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకుంటున్న యువత, చిన్నారులు



చిలుకూరులో ముగ్గులు వేస్తున్న మహిళలు



కోదాడ : ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



కలకోవలో ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ బుచ్చిపాపయ్య



గరిడేపల్లి: రెడ్డిపల్లి శివాలయంలో భోగి మంటలు వేస్తున్న గ్రామస్తులు



కోదాడలోని గాంధీనగర్‌లో భోగి వేడుకల్లో పాల్గొన్న స్థానికులు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న భగత్‌సింగ్ యూత్ సభ్యులు



కోదాడ రూరల్: పోటీల్లో పాల్గొని ముగ్గులు వేస్తున్న మహిళలు

అందరికీ భోగభాగ్యాలు కలగాలి

● మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ : పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, మఠంపల్లి: సంక్రాంతి పండుగ ప్రజలందరికీ భోగభాగ్యాలు కలుగజేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో పీఆర్‌టీయూ, భట్రాజులు, మఠంపల్లి మండలం ఎర్రగుట్టకు చెందిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు గంగసాని యల్లారెడ్డి ఆధ్వర్యంలో వేరువేరుగా ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం పలువురు మంత్రిని కలిసి పూలమాలలతో సన్మానించారు. వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

ఆలయ అభివృద్ధికి విరాళం

అర్వపల్లి : అర్వపల్లి మండల పరిధిలోని తిమ్మాపురంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం ఆదివారం రూ. 5,016 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అతడిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉత్సాహంగా సంక్రాంతి క్రీడాపోటీలు

మఠంపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని చౌటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను ఆదివారం స్థానిక ఎస్ఐ బాలకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రామిరెడ్డి, సైదులు, లింగయ్య, వెంకట్‌రెడ్డి, నర్సిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాటయ్య, సాంబయ్య, సోమయ్య, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

లింగగిరిలో కొనసాగుతున్న పోటీలు

హుజూర్‌నగర్ రూరల్: మండలంలోని లింగగిరిలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ, చెస్, ముగ్గులు, కోలాటం, టగ్ ఆఫ్ వార్, క్విజ్ క్రీడా పోటీలు ఆదివారం ఉత్కంఠభరితంగా కొనసాగాయి. చెస్‌లో ప్రథమ, ద్వితీయ విజేతలైన కాసర్ల ఉపేందర్, ఎరగాని రేవతిని క్రీడల కన్వీనర్ ఎండీ నిజాముద్దీన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి: చౌటపల్లిలో కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న ఎస్ఐ బాలకృష్ణ

సిమెంట్ బెంచీల ఏర్పాటు



తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బెంచీలు



ముకుందాపురంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలు

మునగాల: మునగాల మండలంలోని తాడువాయికి చెందిన వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపలి వీరబాబు మణిదీప్ రియల్ ఎస్టేట్ సహకారంతో మండల కేంద్రంతో పాటు తాడువాయి గ్రామపంచాయతీ పరిధిలో 30సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాలతో పాటు పలు కూడళ్లలో ఈ బెంచీలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు . వీటి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని వారు తెలిపారు.

ముకుందాపురంలో...

ముకుందాపురంలో ఆదివారం కోదాడ వాసవీక్లబ్ సహకారంతో రూ.15వేల విలువ గల నాలుగు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసినట్లు వాసవీక్లబ్ జోన్ చైర్మన్ ఇమ్మడి సతీష్‌బాబు, గౌరవ సలహాదారుడు సేకు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, వార్డు సభ్యులు తాళ్లపాక సైదులు, నర్రా శ్రీపాల్‌రెడ్డి, రాంపంగు సైదులు పాల్గొన్నారు.

జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



పాత నేరేడుచర్లలో రక్తదానం చేస్తున్న యువకులు

నేరేడుచర్ల: స్వామి వివేకానంద జయంతి, సక్రాంతి పండుగను పురస్కరించుకుని జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పాత నేరేడుచర్లలోని రామాలయం వద్ద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 54 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకుడు వంశీ, బీజేపీ నాయకులు చల్లా శ్రీలత, దేవిరెడ్డి నాగిరెడ్డి, అయోధ్య తీర్థక్షేత్ర సభ్యులు మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నటరాజ్, రమణ, పాల్వాయి రమేష్, సత్యనారాయణరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నూతనకల్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

వైభవంగా గోదాదేవి కల్యాణం

మఠంపల్లి: మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు, భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, కుమ్మరిభట్ల బదరీనారాయణచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయచార్యులు, దేవస్థాన చైర్మన్ చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లోని శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం గోదా కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రాతఃకాల పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో..

హుజూర్‌నగర్‌లోని టీచర్స్ కాలనీలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఆదివారం గోదా కల్యాణం నిర్వహించారు. తిరుమలతిరుపతి దేవస్థాన ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు సారథ్యంలో దామోదరాచార్యుల తిరుప్పావై ప్రవచనం భక్తులను ఆకర్షించింది. కార్యక్రమంలో ఆలయ పాలక వర్గం, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలంలో..

గరిడేపల్లి: మండల కేంద్రంతో పాటు పోనుగోడు తదితర గ్రామాల్లోని ఆలయాల్లో ఆదివారం గోదా రంగనాయక స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. భోగి పండుగ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు పోశారు. ఈ కార్యక్రమాల్లో పూజారులు సుదర్శనం శ్రీనివాసచార్యులు, రాజనాచార్యులు, నరహరి నరసింహాచార్యులతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: నేరేడుచర్లలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంతో పాటు పెంచికల్ దిన్న కోదండ రామాలయ స్వామి దేవాలయంలో ఆదివారం ఘనంగా గోదాదేవి రంగనాయక స్వాముల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీనివాసశాస్త్రి, శ్రీపాదశాస్త్రి, సురేష్‌శర్మల ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో శ్రీ గోదాసమేత రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, బాల భోగం, శ్రీగోదాదేవి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సేవాకాలం, ఎదుర్కోళ్ల మహోత్సవ సంవాదాన్ని రసరమ్యంగా రక్తికట్టించారు. ఈ కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, ఋత్విగ్వరణం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశన, మధుపర్క పూజ, మాంగళ్యధారణ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, ధర్మకర్తలు గువ్వల క్రిష్ణయ్య, ఆకుల గురవయ్య, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, శ్రీనివాస చార్యులు, మధుసూదనాచార్యులు, శేషాచార్యులు, లక్ష్మీనాథాచార్యులు, వినోద్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మేళ్లచెరువు మండలం రేవూరులోని శ్రీ రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి వారి దేవాలయంలో శ్రీ గోదా సహిత రంగనాయక స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారు అమ్మవారి మెడలో మాంగళ్య ధారణ చేశారు. స్వామి వారి కల్యాణం ఆద్యంతం అత్యంత భక్తి శ్రద్ధలతో సాగింది. విష్వక్సేన పూజ, మాంగల్యధారణ, తీర్థ ప్రసాద వినియోగాలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవతా మూర్తుల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వేదాంతం వరప్రసాద్ పాల్గొన్నారు.

నడిగూడెం మండలంలో..

నడిగూడెం : నడిగూడెంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంతో పాటు, సిరిపురం రామాలయంలో ఆదివారం గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

తొగర్రాయిలో..

కోదాడరూరల్ : కోదాడ మండల పరిధిలోని తొగర్రాయిలోగల శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో భోగి పర్వదినం సందర్భంగా గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంటేశ్వరరావు సంధ్య దంపతులు, యాదా శ్రీనివాసరావు, మీనా, యాదా సురేష్, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి, సింగరయ్య, మల్యాద్రి, వీరబాబు తదితరులు ఉన్నారు.



మఠంపల్లి: మట్టపల్లి క్షేత్రంలో గోదాదేవి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్ : కల్యాణోత్సవంలో తాళిబొట్టు చూపుతున్న అర్చకులు



హుజూర్‌నగర్ : తలంబ్రాలు పోస్తున్న అర్చకులు



పెంచికల్‌దిన్న కోదండ రామాలయంలో గోదాదేవి కల్యాణంలో పాల్గొన్న భక్తులు



కల్యాణ తంతు నిర్వహిస్తున్న అర్చకులు



కోదాడ రూరల్: కల్యాణంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ వెంకటేశ్వరరావు దంపతులు



నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో గోదా దేవి కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : శ్రీగోదా సమేత రంగనాథస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



హుజూర్‌నగర్‌రూరల్: కల్యాణంలో పాల్గొన్న భక్తులు